స్వరాజ్యాధికారి మాసము **08.03.2017**

## స్వరాజ్యాధికారి -2

**1. స్వమానము** – నేను ఆత్మను రాజును.

**2. యోగాభ్యాసం** –

1. నేను ఆత్మను, రాజును. భృకుటి సింహాసనంపై విరాజమానమై ఉన్నాను... స్వయాన్ని భృకుటి సింహాసనంపై విరాజమానమై ఉన్న ప్రకాశవంతమైన చైతన్య సితారగా చూడండి... అలాగే మీ వద్దకు వచ్చే వారిని కూడా సోదరులుగా చూడండి మరియు వ్యవహరించండి...
2. రోజంతటిలో **'నేను'** అని ఎప్పుడు మాట్లాడినా వెంటనే నేను ఆత్మను రాజును అని గుర్తుకు రావాలి... నేను ఆత్మను అజర, అమర, అవినాశిని... ఈ దేహాన్ని నడిపించేవాడిని... ఈ దేహం నుండి భిన్నంగా ఉన్న చైతన్య సత్తాను... విదేహి స్థితిని అనుభవం చెయ్యండి...

**3. ధారణ - సంకల్ప శక్తిని వ్యర్థం నుండి కాపాడటం**

– ఏమి జరిగినా కానీ నేను నా సంకల్ప శక్తిని నష్టపరుచుకోను. ఏమి వినాల్సి వచ్చినా కానీ, సహించాల్సి వచ్చినా కానీ, వంగాల్సి వచ్చినా, మరణించాల్సి వచ్చినా కానీ... నేను నా ఒక్క సంకల్పాన్ని కూడా వృధా చేసుకోను అని దృఢ ప్రతిజ్ఞ చెయ్యండి...

**4. చింతన -**

– సంకల్పశక్తిని వ్యర్థం నుండి ఎలా కాపాడాలి?
– సంకల్ప శక్తి యొక్క మహత్వము ఏమిటి?

**ఉదాహరణకు** – సంకల్ప శక్తియే పరమాత్మ ప్రత్యక్షతకు ఆధారము.
– సంకల్ప శక్తి ఆధారంతో స్వరాజ్య అధికారులుగా అవ్వగలము.
– సంకల్ప శక్తితో ఎవరి బుద్ధినైనా పరివర్తన చెయ్యవచ్చు.
– సంకల్ప శక్తియే శ్రేష్ఠ భాగ్యానికి ఆధారము.
– సంకల్ప శక్తితో వికట పరిస్థితులను కూడా పరివర్తన చెయ్యవచ్చు.
– సంకల్ప శక్తియే మన శ్రేష్ఠ అనుభవాలకు ఆధారము.

**5. స్వరాజ్యాధికారుల కొరకు** – సంకల్ప శక్తి అన్నిటికన్నా పెద్ద శక్తి. ఇది అతి సూక్ష్మంగా ఉన్నప్పటికీ మన జీవితానికి నిర్ణయాత్మక మలుపు ఇస్తుంది. మన ఆలోచన బట్టే మన వ్యక్తిత్వం ఉంటుంది అన్న నానుడి జగమెరిగిన సత్యము. ఇది సంపూర్ణ సత్యము కూడా. ఆలోచనలే మన మాటలకు మరియు కర్మలకు ఆధారము. వ్యర్థము లేక నెగిటివ్ సంకల్పాలు మన జీవితాన్ని వృధాగా నష్టపరుస్తాయి. సమర్థమైన మరియు మంచి ఆలోచనలు మనల్ని ఆకాశంలో అమరమైన అవినాశి తారలుగా ప్రతిష్ఠాపిస్తాయి.